సాక్షి గ్రేటర్ వరంగల్

(హనుమకొండ - వరంగల్)

ఆదివారం | 11 | ఫిబ్రవరి | 2024



మొరాయిస్తే వెంటనే మరమ్మతు

మేడారం జాతరలో ఆర్టీసీ బస్సుల వైఫల్యాలకు తావులేకుండా యాజమాన్యం, అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. - 8లో▸



అపరాలు.. ఆరోగ్యకరం

అపరాలతో తయారు చేసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ ఆర్.ఉమారెడ్డి అన్నారు. - 8లో▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం $33^0/19^0$

జిల్లాలో ఉదయం వాతావరణం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం ఎండతోపాటు ఉక్కపోత ఉంటుంది. సాయంత్రం ఆహ్లాదకరంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

పిల్లల కిడ్నాప్ అవాస్తవం

- వదంతులను ప్రజలు నమ్మొద్దు
- ఏసీపీలు కిరణ్‌కుమార్, డేవిడ్‌రాజ్

వరంగల్‌క్రైం/మడికొండ : చిన్నపిల్లలను కిడ్నాప్ చేసే ముఠాలు నగరంలో తిరుగుతున్నాయనే వదంతులను ప్రజలు నమ్మవద్దని హనుమకొండ, కాజీపేట ఏసీపీలు కిరణ్‌కుమార్, డేవిడ్‌రాజ్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. పిల్లలకు మత్తు పదార్థాలతో కూడిన చాక్లెట్లు ఇచ్చి కిడ్నాప్ చేస్తున్నారనే వార్తలు అవాస్తమని తెలిపారు. ఇలాంటి తప్పుడు వార్తలను సోషల్ మీడియాల్లో వైరల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100, కంట్రోల్‌రూం 8712685070 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఏసీపీ సూచించారు.

నైపుణ్యాల పెంపునకు డ్రిల్ నర్సరీ

సీపీ అంబర్ కిషోర్ ఝా



మామునూరు: శిక్షణార్థులు, సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించేందుకు డ్రిల్ నర్సరీ మైదానం ఎంతగానో దోహదపడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. ఈమేరకు శనివారం ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలను డీసీపీ మురళీధర్‌తో కలిసి సీపీ సందర్శించారు. ఈసందర్భంగా పీటీసీ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీటీసీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రిల్ నర్సరీ మైదానాన్ని ప్రారంభించి, మాట్లాడారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ప్రతిరోజూ డ్రిల్ నర్సరీ ప్రాంగణాన్ని వినియోగించుకుని పరేడ్, డ్రిల్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఏసీ భిక్షపతి, పాండు నాయక్, చంద్రశేఖర్, నవీన్, మహేష్, నరేష్, అశోక్, రాజ్యలక్ష్మి, దశరథం, రాజేష్, సుధాకర్, దీపక్, సుధాకర్, దేవేందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, కల్పనరెడ్డి, ఏసీపీ సతీష్‌కుమార్, డాక్టర్ సుధీర్, పీఆర్‌ఓ రామాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

నేటినుంచి డిగ్రీ తరగతులు

విద్యారణ్యపురి : డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం కాంట్రాక్టు కౌన్సెలింగ్ తరగతులు ఈనెల 11 నుంచి ప్రారంభమవుతాయని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెర్నర్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ అలువాల సంజీవయ్య తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే, డిగ్రీలో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 16 వరకు గడువు పెంచినట్లు ఆయన తెలిపారు.

ఒకటి నుంచి పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్ : కేయూ పరిధిలో పీజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఎస్.జ్యోతి తెలిపారు. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంహెచ్‌ఆర్‌ఎం, ఎంఎల్‌ఐఎస్సీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. మార్చి 1, 4, 6, 11, 13, 15 తేదీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు.

తహసీల్దార్ల బదిలీ

హన్మకొండ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం తహసీల్దార్లను బదిలీ చేసింది. కొమురభీం ఆసిఫాబాద్ జిల్లా కోరుట్ల తహసీల్దార్‌ను హనుమకొండ జిల్లాకు బదిలీ చేశారు. అదేవిధంగా హనుమకొండ ఆర్డీఓ కార్యాలయంలో పని చేస్తున్న ఎండీ.మగ్బూల్‌ను సీసీఎల్ఏకు, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న గౌరీశంకర్‌ను ఖమ్మం జిల్లాకు బదిలీ చేశారు.

గంజాయి పట్టివేత

వరంగల్ క్రైం : హనుమకొండ బస్టాండ్‌లో 7.3 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. శనివారం హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లడానికి ప్రయత్నిస్తున్న ఒడిశాకు చెందిన మార్టిన్ ఎక్కా, అంకిత్ డుంగును అరెస్టు చేసి, వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలు.. ఆశాజనకాలు

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చేర్చిన ఆరు గ్యారంటీ పథకాలకు బడ్జెట్‌లో ప్రకటించింది.

- అధికారులు ప్రజాపాలన తర్వాత ప్రకటించిన లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఒక కార్పొరేషన్, తొమ్మిది మున్సిపాలిటీలు, 1,708 గ్రామపంచాయతీలుండగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 చొప్పున సుమారు 7.21 లక్షల మందికి ఇవ్వాల్సి వస్తుంది.
- ఆర్టీసీ బస్సుల్లో వరంగల్ రీజియన్‌లో రోజుకు సగటున సుమారు 55 వేల మంది మహిళలు ఉచితంగా రాకపోకలు సాగిస్తున్నారు.
- అదే విధంగా 6,10,220 గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉండగా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకంకింద వీరందరికీ అందజేయనున్నారు.
- ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం ఇప్పటికే 2.50 లక్షల మందిని అర్హులుగా రెవెన్యూ అధికారులు గుర్తించారు.
- గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల లోపు కరెంట్ వాడిన 6,12,901 మందికి ఉచిత విద్యుత్ సౌకర్యం కలుగనుంది.
- చేయూత పథకం కింద కూడా ఆసరా పింఛన్లను రూ.4 వేలు పెంచుతామన్న హామీ మేరకు 4,61,900 మంది లబ్ధి కలగనుంది.

గ్యారంటీలకే పెద్దపీట



ఉమ్మడి వరంగల్‌లో పలువురికి ఊరట

- ఇరిగేషన్, వ్యవసాయానికి ప్రోత్సాహం
- 2024-25 బడ్జెట్‌లో జిల్లా ప్రజలకు ప్రభుత్వం భరోసా
- దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్-2, మినీ కాళేశ్వరం ప్రాజెక్టుల పూర్తిపై ఆశలు
- మహాలక్ష్మి, గృహజ్యోతి, సబ్సిడీ గ్యాస్‌కు మోక్షం
- 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై భిన్నస్వరాలు

సాక్షిప్రతినిధి, వరంగల్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉమ్మడి వరంగల్ ప్రజలకు ఊరటనిచ్చింది. 2023 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పేర్కొన్న పలు పథకాలను అమలు చేయడంపై దృష్టి పెట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క శనివారం ప్రవేశపెట్టగా.. ఆరు గ్యారంటీల కింద ఇచ్చిన హామీల నెరవేర్చే ప్రయత్నంగా రూ.53,196 కోట్లు ప్రకటించి నిధుల కేటాయింపులో పెద్దపీట వేశారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా తదితర పథకాలను దృష్టిలో పెట్టుకుని రూ.19,746 కోట్లు కేటాయించారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన రూ.28,024 కోట్లలో ఉమ్మడి వరంగల్‌లో దేవాదుల, ఎస్సారెస్పీ - 2, మినీ కాళేశ్వరం తదితర ప్రాజెక్టులకు కేటాయింపులపై ఆశలు రేకెత్తుతున్నాయి.

రైతుకు భరోసా.. ఇరిగేషన్‌పై ఆశలు..

ఓటాన్ అకౌంట్‌లో రైతులు, రైతుకూలీలు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల అంచనాలు పెరిగాయి. ఉమ్మడి వరంగల్‌లో 15,01,109 ఎకరాల్లో 4,33,229 మంది రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో 4,09,098 మంది రైతులకు బీమా సౌకర్యం కలగనుంది. 9,02,099 ఎకరాలకు పంటల బీమా చెల్లించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే ఉమ్మడి జిల్లాలో 2,50,107 మందికి లబ్ధి చేకూరనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందు దేవాదుల ఎత్తిపోతల, ఎస్సారెస్పీ-1, 2ల ద్వారా సాగునీరు అందించేందుకు పనులు చేపట్టారు. ఎస్సారెస్పీ- 1 పనులు పూర్తి కాగా 2004 నుంచి దేవాదుల ప్రాజెక్టు పూర్తి కాలేదు. భూసేకరణకు నిధులు లేక కాల్వల నిర్మాణం ఆగిపోయింది. అలాగే భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ఐదు మండలాలకు సాగునీరు అందించే మినీ కాళేశ్వరం ప్రాజెక్టు నిధులు వచ్చే అవకాశం ఉంది.

సర్కారు బడులకు నిధులు.. నిరుద్యోగులకు శుభవార్త..

ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రోత్సహించడానికి రూ.21,389 కోట్లు కేటాయించింది. ఉమ్మడి వరంగల్‌లో మొత్తం 3,331 ప్రభుత్వ బడులు ఉండగా, అందులో 4,67,011 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీగోడలతోపాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈసారి నిధులు వెచ్చించనున్నారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. టీఎస్‌పీఎస్సీ ద్వారా భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నామన్న ప్రకటన నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్ల నియామకం చేపట్టనున్నామన్నారు. దీంతో ఉమ్మడి వరంగల్‌లో ఉన్న సుమారు 5.78 లక్షల మేరకున్న నిరుద్యోగుల్లో కొందరికన్నా ఉద్యోగాల భర్తీ ప్రకటన శుభవార్తే.

ఐటీ, ఉపాధి అవకాశాలపై ఆశలు..

కౌలు రైతులకు బీమా, రైతు భరోసా వర్తింపజేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం ద్వారా భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న సుమారు 1,02,021 మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సామాజిక భద్రత స్కీమ్ కింద రూ.5 లక్షల ప్రమాద బీమా పథకం ద్వారా వివిధ వర్గాలకు చెందిన కార్మికులతో పాటు 4,891 మంది జర్నలిస్టులకు ప్రయోజనం కలుగనుంది. దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.40వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్న ప్రకటన నేపథ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్‌కు ఐటీ హబ్‌గా అంతే ప్రాధాన్యత దక్కి ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. ఐటీ హబ్, టెక్స్‌టైల్ పార్కు, పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలపై ఆశలు రేకెత్తుతున్నాయి.

ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యం



వరంగల్ : ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. వీటి అమలుకు రూ.53,196 కోట్లు కేటాయించడం హర్షణీయం.

- త్రిపురనేని గోపిచంద్, సీఏ

పేదల బడ్జెట్



పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మంచి పరిణామం. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం సంతోషంగా ఉంది.

- మిట్టపల్లి మానస, గృహిణి, హనుమకొండ

సంక్షేమం దిశగా తొలి అడుగు



హన్మకొండ : బడ్జెట్ సంక్షేమం దిశగా తొలి అడుగు పడినట్లుగానే భావించాలి. బడ్జెట్‌లో 6 గ్యారంటీలకు రూ.53,196 కోట్లు కేటాయించడం బాగుంది. విద్య, వ్యవసాయంగానికి మరిన్ని నిధులు ఇస్తే బాగుండేది.

- డాక్టర్ తిరునహరి శేషు, అర్థశాస్త్ర అధ్యాపకుడు, కేయూ

సమతుల్య బడ్జెట్..



రాష్ట్ర ప్రభుత్వం సమతుల్య బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఆరోగ్య, వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచారు. పారిశ్రామిక రంగానికి తక్కువ కేటాయింపులు చేశారు. గృహలక్ష్మి పథకానికి బాగానే కేటాయించారు.

- కె.వెంకటనారాయణ, రిటైర్డ్ ప్రొఫెసర్

పీఆర్సీ ప్రస్తావన లేదు



బడ్జెట్‌లో పీఆర్సీ ప్రస్తావన తేలేదు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని చెప్పారు. కానీ, బడ్జెట్లో ఆ ఊసే లేదు. ఈ సంవత్సరమే పీఆర్సీ అమలు చేయాలి.

- పి.రాజు టీఎస్ యూటీఎఫ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి

వేతన సవరణకు నిధులేవీ?



ఆర్టీసీ ఉద్యోగులకు వేతన సవరణకు నిధులు కేటాయించలేదు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రూ.3500 కోట్ల ప్రస్తావన లేదు. ఆర్టీసీకి కేవలం మహాలక్ష్మి పథకం అమలు కోసం రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు.

- ఈదురు వెంకన్న, ఆర్టీసీ ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు

8 షాపులు సీజ్.. రూ.1.03 లక్షల జరిమానా



పిన్నావారి వీధిలోని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

వరంగల్ అర్బన్ : వరంగల్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై శనివారం గ్రేటర్ ప్రజారోగ్య విభాగం అధికారులు దాడులు చేశారు. పిన్నావారి వీధి, ఓల్డ్ బీట్‌బజార్ ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న 8 దుకాణాల్లో దాడులు చేశారు. ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని విక్రయదారులకు రూ.1.03 లక్షల జరిమానా విధించి వసూలు చేశారు. ఆ షాపులను సీజ్ చేసినట్లు బల్దియా సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని ఇప్పటికే ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా ప్రకటించినట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ దుకాణాదారులతో గతంలో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయించొద్దని సూచించినట్లు గుర్తుచేశారు. అయినప్పటికీ కొంత మంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి, జవాన్లు పాల్గొన్నారు.

వరంగల్ అదనపు కలెక్టర్‌గా ఆదిలక్ష్మి

కరీమాబాద్: వరంగల్ జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్‌గా కె.ఆదిలక్ష్మి నియమితులయ్యారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన శ్రీవత్స బదిలీపై వెళ్లగా ఇంతకాలం అదనపు కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. ఈక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన బదిలీల్లో భాగంగా వెయిటింగ్‌లో ఉన్న ఆదిలక్ష్మిని వరంగల్ అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

24 నుంచి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు

కాశీబుగ్గ సెంటర్ : డ్రాయింగ్, టైలరింగ్(టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు)పరీక్షలు ఈనెల 24 నుంచి నిర్వహించనున్నట్లు డీఈఓ వాసంతి తెలిపారు. వరంగల్ ప్రభుత్వ హైస్కూల్ నరేంద్రనగర్, రంగశాయిపేట బాలికల ప్రభుత్వ హైస్కూల్, శంభునిపేట ప్రభుత్వ హైస్కూల్‌లో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులు http//bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు పొందవచ్చని డీఈఓ సూచించారు.

పారదర్శకంగా సమాచారం నమోదు చేయాలి

గ్రేటర్ ఇన్‌చార్జ్ కమిషనర్ రాధికాగుప్తా



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కమిషనర్ రాధికా గుప్తా

వరంగల్ అర్బన్ : గ్యాస్ సిలిండర్ సంబంధిత సమాచార నమోదులో పారదర్శకత అవసరమని గ్రేటర్ ఇన్‌చార్జ్ కమిషనర్ రాధికా గుప్తా సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఇంజనీరింగ్, శానిటేషన్, మెప్మా, అంగన్‌వాడీ సిబ్బందితో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రభుత్వం రూ.500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించనుందని తెలిపారు. మహా నగరంలోని 66 డివిజన్లలో 40 వేల దరఖాస్తులకు చెందిన గ్యాస్ సిలిండర్ల సమాచారం అస్పష్టంగా ఉందని తెలిపారు. రేషన్‌కార్డు ప్రామాణికంగా గ్యాస్ కనెక్షన్ నంబర్, ఏజెన్సీ పేరు నమోదు చేయాలని ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. సమాచార నమోదులో ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్‌ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, టీపీఆర్‌ఓ రాజేష్‌కుమార్, టీఎంసీ రమేష్ పాల్గొన్నారు. కాగా, 33 డివిజన్ శాంతినగర్‌లోని మహాత్మాగాంధీ కమ్యూనిటీహాల్, ఉర్సు కరీమాబాద్‌లోని సీఎస్ఆర్ భవన్‌లో నమోదును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పన్నులు చెల్లించండి

భవన నిర్మాణ యజమానులు ఆస్తి, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని గ్రేటర్ వరంగల్ ఇన్‌చార్జ్ కమిషనర్ రాధికాగుప్తా విజ్ఞప్తి చేశారు. వరంగల్ జక్కలొద్దిలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ యాజమాన్యాన్ని కలిసి ఆస్తి పన్ను చెల్లించాలని కోరగా.. రూ.9,63,214 చెక్కును ఇన్‌చార్జ్ కమిషనర్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు చెల్లిస్తేనే అంతరాయం కలుగకుండా పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ యాజమాన్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్య, వైద్య, ఇతర పరిశ్రమల నిర్వాహకులు పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్వో శ్రీనివాస్, ఆర్ఐ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల జాబితా సిద్ధం చేయండి

మేడారం జాతరలో పారిశుద్ధ్య పనులు చేసేందుకు కార్మికుల జాబితాను సిద్ధం చేయాలని ఇన్‌చార్జ్ కమిషనర్ రాధికాగుప్తా అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 50 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న కార్మికులను మాత్రమే మేడారం జాతరకు పంపించాలని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఉన్న సిబ్బందిని తీసుకెళ్లొద్దని అధికారులకు సూచించారు. రానున్న 10 రోజుల్లో పారిశుద్ధ్య పనులను పక్కాగా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు కనీసం రెండు డివిజన్లలో తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. పన్నుల పురోగతి, నీటి సరఫరాను కూడా పరిశీలిస్తానని తెలిపారు. అడిషనల్ కమిషనర్లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, సీఎంహెచ్‌ఓ రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాల పేరిట టోకరా

- రూ. 5.5 లక్షల వసూలు
- కరీంనగర్‌లో హనుమకొండ యువతి అరెస్టు

కరీంనగర్‌క్రైం: ఉద్యోగాలు ఇప్పిస్తామని ముగ్గురి నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన ఓ యువతిపై కేసు నమోదు చేసినట్లు శనివారం కరీంనగర్ టూటౌన్ సీఐ వెంకటేశ్ తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు యువతులు కరీంనగర్‌లోని ముకరాంపురలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ పోలీసు ఉద్యోగాలకు ప్రిపేరవుతున్నారు. గతేడాది అక్టోబర్‌లో వారి హాస్టల్ గదిలో హనుమకొండకు చెందిన పి.ప్రత్యూష చేరింది. తాను కోర్టు కానిస్టేబుల్‌నని పరిచయం చేసుకొని నకిలీ ఐడీకార్డు, పోలీసు డ్రెస్‌తో ఉన్న ఫొటోలు చూపించింది. తాను కూడా సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నానని తెలిపింది. డబ్బులు పెట్టి పోలీసు ఉద్యోగం పొందానని నమ్మించింది. మీరు కూడా డబ్బులు ఇస్తే కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశచూపించింది. ఇద్దరు యువతులతోపాటు మరో యువకుడి వద్ద పలుదఫాలుగా రూ.5.5 లక్షలు వసూలుచేసింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు ప్రత్యూషను నిలదీశారు. కొంత డబ్బులు తిరిగి చెల్లించి మిగతావి ఇవ్వకుండా ముఖం చాటేయడంతో అనుమానం వచ్చిన బాధితులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఎక్కడ ఏముందో..?

- మేడారం వచ్చే భక్తులకు అణువణువూ తెలిసేలా చర్యలు
- జాతరలో డ్రోన్‌తో సర్విలెన్స్ సర్వే
- వీడియోలు, ఫొటోలతో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్

మేడారం ముచ్చట్లు

ఏటూరునాగారం: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అణువణువూ తెలిసే విధంగా ఎస్పీ శబరిష్ ఆదేశాలతో పోలీసు సిబ్బంది డ్రోన్‌తో సర్విలెన్స్ సర్వే చేపట్టారు. పస్రా నుంచి మొదలుకొని తాడ్వాయి మీదుగా మేడారం వరకు రోడ్డు, పార్కింగ్ స్థలాలు, ఆర్టీసీ బస్టాండ్, గద్దెలు, జంపన్నవాగు తోపాటు అనేక ప్రాంతాలను సర్వేలో నిక్షిప్తం చేశారు. డ్రోన్ ద్వారా ఎక్కడ ఏ ప్రదేశం ఉందని ఏరియల్ వ్యూ తీశారు. జాతరకు వచ్చే వీవీఐపీలు, వీఐపీలు, సాధారణ భక్తులు సైతం రోడ్డు మ్యాప్, పార్కింగ్ స్థలాలు, రోడ్డు ఎటు నుంచి వెళ్తుందనే విధంగా చిత్రీకరించారు. ఆ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర గ్రూపుల్లో పంపించనున్నారు.

ఒక్కో పార్కింగ్‌కు కోడ్

జాతర చుట్టూ పక్కల ఇటు తాడ్వాయి, అటు పస్రా నార్లాపూర్, ఊరట్టం, కొండాయి ఈ ప్రాంతాలనుంచి మేడారం జాతరకు ఎలా చేరుకుకోవాలనే ఉద్దేశంతో ఒక్కో పార్కింగ్ కోడ్‌ను కేటాయించారు. ఏ1, ఏ2, సీ1, సీ2 ఇలా నంబర్లు ఇస్తూ అడ్రస్‌లను ల్యాండ్ మార్కింగ్స్ కూడా ఇవ్వనున్నారు. దీనివల్ల వారి కుటుంబ సభ్యులు ఏ ప్రాంతంలో ఉందనేది సులభంగా తెలిసిపోయే విధంగా ఈ సర్విలెన్స్ సర్వే చేపట్టారు. అలాగే మేడారంలో విధులు నిర్వర్తించే పోలీస్ ఉన్నతాధికారులనుంచి కింది స్థాయి సిబ్బందికి సైతం ఈ వీడియోలు, ఫొటోలను షేర్ చేస్తూ భక్తులకు అవగాహన కల్పించనున్నారు. జాతర ఈనెల 21 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో సహాయక అధికారుల నంబర్లను కూడా పొందుపర్చనున్నారు. ఈ సర్విలెన్స్ సర్వే వల్ల జాతరకు భక్తులు సులభంగా వచ్చిపోయే అవకాశం ఉంటుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



డ్రోన్‌తో తీసిన జంపన్నవాగు ఏరియల్ వ్యూ



డ్రోన్‌తో రూట్ సర్విలెన్స్ సర్వే చేస్తున్న సిబ్బంది

గ్యాస్ వివరాలు యాప్‌లో నమోదు చేయాలి: కలెక్టర్

కరీమాబాద్/ఖిలా వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల వివరాలు అసంపూర్ణంగా ఉన్న నేపథ్యంలో వాటిని సవరించి యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గృహజ్యోతి పథకంలో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి నమోదు కాని సమాచారాన్ని ప్రజల నుంచి సేకరిస్తున్న తీరును శనివారం కలెక్టర్ ప్రావీణ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రేటర్ పరిధిలోని 33వ డివిజన్ శాంతినగర్‌లోని మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్, 34వ డివిజన్ శివనగర్‌లోని కార్మిక సంఘ భవనం, 39వ డివిజన్ పడమరకోటలో నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. దరఖాస్తుల్లోని తప్పొప్పులను సవరించేందుకు, అసంపూర్తిగా ఉన్న సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ఒక్క రోజు గడువు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో ఆర్పీలు, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, అధికారులు కమ్యూనిటీ భవనాలు, ముఖ్య కూడలిలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శివప్రసాద్‌రెడ్డి, ఏఈ హబీబ్, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాల నమోదును పరిశీలిస్తున్న ప్రావీణ్య

కమిషనరేట్‌లో పోలీస్ అధికారుల బదిలీ

వరంగల్ క్రైం: పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు పోలీస్ అధికారులను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌స్పెక్టర్ల బదిలీల్లో ఎస్.వాసుదేవ రావు సుబేదారి పీఎస్, ఎంఏ షూకుర్ సుబేదారి నుంచి సీసీఆర్‌బీ, బి.రాజగోపాల్ పర్వతగిరి సర్కిల్, సీహెచ్.శ్రీధర్ కేయూసీ, పి.రంజిత్‌రావు శాయంపేట సర్కిల్, డి.మల్లేష్ శాయంపేట సర్కిల్ నుంచి మల్టీజోన్ -1 ఐజీ, జి.మహేందర్ రెడ్డి వీఆర్ నుంచి పాలకుర్తి సర్కిల్, పి.దయాకర్ టాస్క్‌ఫోర్స్, ఎ.రాంబాబు టాస్క్‌ఫోర్స్ నుంచి మల్టీజోన్ -1 ఐజీకి బదిలీ అయ్యారు.

సబ్ ఇన్‌స్పెక్టర్లు...

సబ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీల్లో ఎస్.చెన్నకేశవులు హనుమకొండ నుంచి దేవరుప్పుల పీఎస్, ఎం.సాయి ప్రసన్నకుమార్ ఇంతేజార్‌గంజ్ నుంచి పాలకుర్తి, టి.శ్రీకాంత్ పాలకుర్తి నుంచి వీఆర్ వరంగల్, వడ్డె సందీప్ హనుమకొండ నుంచి రాయపర్తి, డి.విజయ్‌కుమార్ రాయపర్తి నుంచి వీఆర్ వరంగల్, శ్వేత గీసుగొండ పీఎస్ నుంచి తరిగొప్పుల పీఎస్, డి.నరేష్ తరిగొప్పుల నుంచి వీఆర్ వరంగల్, హరికృష్ణ స్టేషన్‌ఘన్‌పూర్, సీపీటీసీ వరంగల్, రవీందర్ పరకాల నుంచి వీఆర్ వరంగల్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

క్లుప్తంగా

'డైట్' సర్టిఫికెట్ల పరిశీలన

విద్యారణ్యపురి : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డైట్ సెట్–2023లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఫేజ్ 1, 2లలో హాజరుకాని వారు తమ సర్టిఫికెట్ల పరిశీలనకు ఈనెల 14న హనుమకొండలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తెలిపారు. మొదటి, రెండో దశలో వెబ్ ఆప్షన్ ఇవ్వని అభ్యర్థులు ఈనెల 15నుంచి 17వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వవచ్చని తెలిపారు. 22న సీట్ల కేటాయింపు ఉంటుందని, సీటు వచ్చిన అభ్యర్థులు ఈనెల 23 నుంచి 26 తేదీల మధ్య ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

18న జిల్లాస్థాయి చెస్ టోర్నీ

వరంగల్ స్పోర్ట్స్ : వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కన్నా శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 90595 22986 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సన్మానం



హెచ్‌ఎంలను సన్మానిస్తున్న డీఈఓలు, జీటీఏ బాధ్యులు

కాళోజీ సెంటర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) ఆధ్వర్యంలో వరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి సన్మానించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ డీఈఓ వాసంతి, హనుమకొండ డీఈఓ అబ్దుల్‌హై హాజరై హెచ్‌ఎంలను అభినందించారు. కార్యక్రమంలో జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారి, కోశాధికారి సపావత్ నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం రవి, అసోసియేట్ అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాశ్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గుజ్జ వెంకటేశం, గౌరవ అధ్యక్షుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మొరాయిస్తే వెంటనే మరమ్మతు

మేడారం జాతరలో బస్సుల వైఫల్యాలకు తావు లేకుండా చర్యలు




మేడారంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్

- 12మొబైల్ టీంల ఏర్పాటు
- నాలుగు మెయింటెనెన్స్ క్యాంపులు
- అన్ని విధాలుగా సిద్ధమవుతున్న ఆర్టీసీ

హన్మకొండ : మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరలో ఆర్టీసీ బస్సుల వైఫల్యాలకు తావులేకుండా టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21నుంచి నాలుగు రోజుల పాటు జరిగే మహా జాతరకు ఈ నెల 18 నుంచి ఆర్టీసీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు 57 పాయింట్ల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక ఖరారు చేసింది. కాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన క్రమంలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వచ్చిన భక్తులు వచ్చినట్లుగా వెనువెంటనే చేర వేసేందుకు ఈ సారి ఆరు వేల ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. 18వ తేదీనాటికి వరంగల్ రీజియన్‌కు బస్సులు చేరుకునేలా షెడ్యూల్ ఖరారు చేశారు. కాగా ఆర్టీసీ బస్సులు మార్గమధ్యలో ఆగినా, ఫెయిలైనా, ఇతరత్రా మరమ్మత్తులు వచ్చినా భక్తులు ఏ మాత్రం అసౌకర్యానికి గురి కాకుండా ఉండేందుకు వెంటనే మరమ్మతు చేసేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ మేరకు మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక మెయింటెనెన్స్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండి నాలుగు చక్రాల వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో సులువుగా చేరుకునేందుకు ద్విచక్ర వాహనాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు.

అందుబాటులో మొబైల్ టీములు

జాతరలో మొత్తం 12మొబైల్ టీంలు ఏర్పాటు చేస్తున్నారు. మేడారం, తాడ్వాయి. పస్రా, గణపురం, జంగాలపల్లి, గట్టమ్మ, గూడెప్పాడ్, కాటారం, నార్లాపూర్, కామారం పార్కింగ్, కొండపర్తితో పాటు హనుమకొండలో మొబైల్ టీములు అందుబాటులో ఉంటాయి. వీరికి కేటాయించిన పరిధిలో బస్సులు ఫెయిలైనా, ఇతరత్రా సాంకేతిక సమస్యలు వచ్చినా వెంటనే చేరుకుని మరమ్మతు చేసి పంపిస్తారు. బృందంలో ఇద్దరు మెకానిక్‌లు, ఎలక్ట్రిషియన్ ఉంటారు. అక్కడ మరమ్మతు కాకపోతే నిలిచిపోయిన బస్సును తరలించడానికి ప్రత్యేకంగా క్రేన్, ట్రాక్టర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. ప్రత్యేక మెయింటెనెన్స్ క్యాంపులో ఆరుగురు మెకానిక్‌లు, ఇద్దరు ఎలక్ట్రీషియన్‌ల చొప్పున ఉంటారు.



పెట్రోలింగ్ టీములు

మార్గమధ్యలో బస్సులు ఇతరత్రా కారణాలతో నిలపకుండా ఉండేందుకు, ట్రాఫిక్‌లో చిక్కుకున్న వెనువెంటనే తరలించేందుకు 15 పెట్రోలింగ్ టీమ్‌లు ఏర్పాటు చేశారు. ఈ పెట్రోలింగ్ టీమ్‌లు వారికి కేటాయించిన ప్రాంతం (సెక్టార్)లో నిరంతరాయంగా పర్యటిస్తూ బస్సుల రాకపోకలను పర్యవేక్షిస్తారు. ఇందులో ఓ అధికారి, సెక్యూరిటీ ఉంటారు.

అన్ని చర్యలు తీసుకుంటున్నాం



మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భక్తులను క్షేమంగా, సురక్షితంగా చేరవేయడమే మా ధ్యేయం. మార్గమధ్యలో బస్సులు మరమ్మతుకు వచ్చినా వెంటనే రిపేర్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎలాంటి సమస్య ఎదురైనా సులువుగా అధిగమించేందుకు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

–జాన్సి శ్రీలత, ఆర్టీసీ, వరంగల్ ఆర్ఎం

మేడారంలో మెండుగా మొక్కులు

వనదేవతలను దర్శించుకున్న భక్తులు



వనదేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ఏటూరునాగారం : మేడారంలోని సమ్మక్క–సారలమ్మలకు భక్తులు శనివారం మెండుగా మొక్కులు సమర్పించారు. జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన కల్యాణకట్ట వద్ద తలనీలాలను సమర్పించి తలస్నానాలు ఆచరించారు. అనంతరం ఎత్తుబంగారంతో వనదేవతల వద్దకు చేరుకొని తల్లిబిడ్డకు మొక్కులు సమర్పించారు. పగిడిద్దరాజు, గోవింద రాజులకు కానుకలు చెల్లించారు. ఒడిబియ్యం అమ్మవారికి అప్పగించారు. గద్దెలపై ఉన్న బంగారం(ప్రసాదంగా) తీసుకొని వెనుదిరిగారు. రద్దీ లేకపోవడంతో అధికారులు భక్తులను గద్దెలపైకి అనుమతి ఇచ్చారు. దీంతో గద్దెల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కంకవనాల్లో వంటలు చేసుకొని సంహపక్తి భోజనాలు చేశారు. జంపన్నవాగు, బస్టాండ్ నుంచి ఆటోలు నడపడంతో భక్తులకు నడకబాధలు తప్పాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించి ట్రాఫిక్‌ను మళ్లించారు.

మేడారం జాతరకు గవర్నర్ రాక..

ఏటూరునాగారం : మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు గవర్నర్ తమిళిసై రానున్నార ని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం అధికారులను ఆదేశించారు. ఈనెల 21నుంచి మేడారం జాతర ప్రారంభం కానుండని, గవర్నర్ స్వయంగా వనదేవతలకు మొక్కులు చెల్లించనున్నట్లు తెలిపారు. అయితే పర్యటన తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. అంతేకాకుండా వీవీఐపీలు వచ్చే అవకాశం ఉందని, ప్రొటోకాల్ ప్రకారం కావాల్సిన మర్యాదలు, ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలకు లోబడి పనులు చేయించాలన్నారు. నాలుగు పకోడ టెంట్లను ఏర్పాటు చేయడం, ఐటీసీ నుంచి ప్రత్యేక కంటైనర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, దేవాదాయ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గద్దెల వద్ద నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఆమె వెంట ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, డీపీఓ వెంకయ్య, ఎండోమెంట్ ఈఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సారలమ్మ పూజారి వెంకటేశ్వర్లు ఉన్నారు.



గద్దెల వద్ద సిద్ధం చేసిన హుండీలు



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్



ఎత్తు బంగారం(బెల్లం)తో వస్తున్న భక్తులు

అపరాలు.. ఆరోగ్యకరం

- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ ఆర్.ఉమారెడ్డి

హన్మకొండ : అపరాలతో తయారు చేసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అపరాల సాగు పెంచాల్సిన అవసరం ఉందని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ ఆర్.ఉమారెడ్డి అన్నారు. శనివారం వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ప్రపంచ అపరాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలెక్టరేట్‌లో కలిసి అందజేశారు. అదే విధంగా వరంగల్ పోలీసు కమిషనర్‌కు, జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాళ్‌కు, హనుమకొండ ఏడీఏ దామోదర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, వ్యవసాయ పరిశోధన స్థానంలోని ఆయా విభాగాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులకు అందజేసి అపరాలపై అవగాహన కల్పించారు. అలాగే ములుగు రోడ్డులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి బాటసారులకు, బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులకు అపరాల తినుబండారాలు అందించి చిరుధాన్యాల సాగు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆర్.ఉమారెడ్డి మాట్లాడుతూ అపరాల సాగు విస్తీర్ణం పడిపోవడం బాధాకరమన్నారు. అపరాలలో అనేక పోషకాలుంటాయని, ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ముఖ్యంగా పప్పు దినుసులు తినడం ద్వారా అవసరమైన ప్రొటీన్లు పొందవచ్చన్నారు. ఏడీ డాక్టర్ వెంకట్ రెడ్డి, శాస్త్రవేత్తలు ఎస్.సంధ్యారాణి, దిలీప్, జి.వీరన్న, వి.వెంకన్న, ఎం.మధు. జి.పద్మజ, డి.వీరన్న పాల్గొన్నారు.



చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను కలెక్టర్‌కు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

బెలగావి ఎక్స్‌ప్రెస్ పొడిగింపు

కాజీపేట రూరల్ : కాజీపేట–బెలగావి మధ్య నడిచే డైలీ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం బెలగావి–భద్రాచలం రోడ్ స్టేషన్ వరకు పొడిగిస్తున్నట్లు శనివారం రైల్వే అధికారులు తెలిపారు.

ప్రత్యేక రైలు వివరాలు..

బెలగావి–భద్రాచలంరోడ్ (07335) ఎక్స్‌ప్రెస్ 4వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రతి రోజు కాజీపేట జంక్షన్‌కు 7:33 గంటలకు చేరుతుంది. అదేవిధంగా భద్రాచలంరోడ్–బెలగావి (07336) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వర కు ప్రతి రోజు కాజీపేటకు 19:18 గంటలకు చేరుతుంది. అప్ అండ్ డౌన్‌లో డోర్నకల్, మహబూబా బాద్, కేసముద్రం, వరంగల్‌లో హాల్టింగ్ కల్పించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

వ్యవసాయ భూమి అమ్మబడును

- వరంగల్–ఖమ్మం హైవేకు 1KM దూరంలో, వరంగల్ పట్టణానికి దగ్గరలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో 1–18 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. 8712545467. [WA-7286]

PLOT FOR SALE

- 165 Sq.Yds (33'x45') West Face, 30' Road, "Highway Face - CSR Devp. Venture" beside NEW - VIVERA Hotel, Yadadri bypass Rd Sq.Yd - Rs. 23,000/- Cont: 8885556861, 7799457567. [W-788996]
- Jangaon - Highway DTCP & Farm Lands with Very low Price. Spot Registration. Contact: 9121803635. [WA-7288]
- టేకులగూడెం రింగురోడ్ 1/2 కిలో మీటర్ సోమిడి కాజీపేట రోడ్‌లో 200 గజాలు 36x50 ప్లాటు అమ్మకానికి కలదు. సెల్: 9989545233. [W-1220974]
- రాయగిరి కమాన్ నుండి 2 కి.మీ. WL హైవే నుండి 1.5 కి.మీ. దూరంలో 50 ఎకర్స్ ఓల్డ్ వెంచర్‌లో 60, 40, 33 feet Roadsతో ఓపెన్ ప్లాట్స్ కలవు. చ.గ. కే. 3999/- EMI సౌకర్యం కలదు. ఫోన్: 9959711500 [HA-96514]
- జనగాం జిల్లాకి అతి దగ్గరలో DTCP RERA approved చ.గ॥ 3600/- ఫాం లాండ్ చ.గ॥ 2100/- లాంచింగ్ ఆఫర్‌లో గలవు. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే త్వరపడండి. ఫోన్ 7416591078. [H-801477]

LAND FOR LEASE

- మడికొండ to ఎల్కుర్తి BT రోడ్ ఆనుకొని 1.05 ఎ॥ ఓపెన్ ల్యాండ్ కాంపౌండ్ వాల్ 1 రూం నియర్ నేషనల్ హైవేకు, గోడౌన్స్, స్టాక్ యార్డ్స్, సర్వీసెస్ సెంటర్‌కి అనుకూలమైనది లీజు. 7093873666 [W-1220975]
- వరంగల్ మున్సిపాలిటి పరిధిలో గాడెపల్లి గ్రామంలో 10 గుంటలు 25 Feets దారి గల పట్టా భూమి అమ్మబడును. సంప్ర: 8096677558. [WA-13912]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

SERVICES

FINANCE SERVICES

- సిరి అసోసియేట్స్: అన్ని రకాల రుణాలు, పర్సనల్ హౌసింగ్ మార్టిగేజ్ ఓపెన్ ప్లాట్స్‌పై కూడా సిబిల్ ప్రాబ్లమ్ ఉన్నా చేయించబడును. సెల్: 9666142226. [W-788988]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

- మీయొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. సంప్ర॥ డి.యస్. రావు, సెల్: 9849145043. [W-788992]

BUSINESS OFFER

- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1433]

OLD AGE HOME

- ఒమేగా హోంకేర్ వంట/ఇంటి పని చేయుటకు, వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్ టేకర్స్‌ను పంపబడును. హైదరాబాద్. ఫోన్: 8977639664 / 8977639665. [H-793687]

WANTED

- GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర॥ గార్డియన్ హాస్పిటల్ ములుగు "X" రోడ్, వరంగల్ 12 to 2PM [WA-0347]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520. [M-1167515]
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233779]
- పని మనిషి కావలెను. హైదరాబాద్‌లో డాక్టర్స్ కుటుంబానికి ఇంట్లోనే ఉండి వంట పని & చిన్నపిల్లలను చూసుకొనుటకు 18 - 30 ఏళ్లలోపు గల స్త్రీ కావలెను. జీతం 15,000/- ఫ్రీ భోజనం, వసతి కలదు. వివరాలకు D.బాలాజీ: 9246969042, 9848175211. [V-2393]
- బాలాజీ గ్రూప్ (A.P, T.S & న్యూఢిల్లీ నెం–1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5000/కమీషన్. 9133271122 / 9052671122. [H-787781]
- గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]
- విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్–3, టోస్ట్ డ్రైవర్లు–3, హెల్పర్లు–5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]
- ఈ నెల 3వ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి, వంట పనులు చేయుటకు ఆడమనిషి కావలెను. అమెరికా విజిటింగ్ వీసా కలిగినవారు మాత్రమే సంప్ర: ✆ 92904 15199. [B-790484]
- రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్‌కి House Wifes, RTD ఎంప్లాయిస్, Fresh / Exp పర్సన్స్ Male/Female కావలెను. No Age లిమిట్. ఫోన్: 6304914366. [H-801476]
- ఈశ్వర్ హోం కేర్ సర్వీసెస్ HYD, 24 గం॥ వృద్ధులు, పేషెంట్లు, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి స్త్రీ/పు॥ కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16,000/- ఫోన్: 8977641099 / 8985115277. [H-787792]
- షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ ఆప్పలను చూసుకొనుటకు కావలెను. 9391036931, 9246585901. [HA-13030]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ	9010144453
వరంగల్	9705748198
నర్సంపేట	9553955722
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
పరకాల	9010299096
జయశంకర్ భూపాలపల్లి	9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హెచ్‌ఐవీ నివారణ అందరి బాధ్యత

- రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డైరెక్టర్ హైమావతి

హన్మకొండ : హెచ్‌ఐవీ నివారణ అందరీ బాధ్యత అని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డైరెక్టర్ హైమావతి అన్నారు. శనివారం హనుమకొండలోని కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైమావతి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆరు బృందాలు అన్ని సెంటర్లను సందర్శించి అమలు తీరుపై నివేదికను అందించారని వివరించారు. జాతీయ లక్ష్యమైన 95–95–95 లక్ష్యం సాధించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య విభాగ ఉద్యోగులు ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కౌన్సిలర్ల పనితీరు, మందుల పంపిణీని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 9,238 మందిని గుర్తించినట్లు వివరించారు. సమీక్షలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, టీఎస్‌ఏసీఎస్ ఏపీడీ డాక్టర్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సాంబశివరావు, వరంగల్ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, మధుమోహన్‌రావు, ఉమశ్రీ, హిమబిందు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఐసీటీసీ, ఏఆర్‌టీ, డీఎస్‌ఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైమావతి

విద్యార్థుల మధ్య ఘర్షణ

- జూనియర్లపై సీనియర్ల అధిపత్యం

ఖిలా వరంగల్ : హనుమకొండ హంటర్ రోడ్డులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఇటీవల జూనియర్లపై సీనియర్ల అధిపత్యం ఎక్కువైంది. దీంతో విద్యార్థులు రెండు వర్గాలుగా చీలిపోయి, శనివారం మధ్యాహ్నం జూనియర్లపై సీనియర్లు మాటు వేసి దాడికి తెగబడినట్లు తెలిసింది. కాగా పలువురు విద్యార్థుల స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం జోక్యం చేసుకోవడంతో విద్యార్థులు శాంతించి ఘటన స్థలం నుంచి కళాశాలకు వెళ్లారు. ఎవరికి ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిసిన వెంటనే మిల్స్‌కాలనీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు సమాచారం.



గొడవ పడుతున్న విద్యార్థులు

ఆస్తి కోసం వేధిస్తున్నారు

దేశాయిపేట : ఆస్తిలో వాటా కావాలని తన అన్న కుమారుడు పసునూరి స్వామి అలియాస్ సామేల్ రౌడీలతో బెదిరింపులకు గురిచేస్తున్నాడని పసునూరి యేబు అలియాస్ ఎల్లయ్య కన్నీటి పర్యంతమయ్యాడు. శనివారం దేశాయిపేటలో మీడియాతో ఎల్లయ్యతో పాటు అతని కుమారుడు భాస్కర్ మాట్లాడారు. అరవై ఏళ్లకు పైగా తాము కూలిచేస్తూ కుటుంబంతో సహ ఇదే ఇంట్లో జీవిస్తున్నానని తెలిపారు. 50 ఏళ్ల క్రితం తన అన్న పసునూరి నరసయ్య తండ్రి ఉద్యోగం డబ్బులు ఇవ్వకుండా వాటితో వేరే ప్రాంతానికి వెళ్తూ అలాగే తల్లిదండ్రులను చూసుకోమని ఇంటిని వదిలేసి వెళ్లిపోయాడని తెలిపారు. ఇప్పుడు సామెల్ తమపై అక్రమ కేసులు బనాయించి, ఇంట్లో వాటా ఇవ్వాలని పలుమార్లు రౌడీలతో బెదిరించాడని వాపోయాడు. ఇటీవల అక్రమంగా ఇంట్లో చొరబడి సామానుతో పాటు బీరువాలోని బంగారం, వెండి, రూ.80 వేలు నగదు దొంగతనం చేశాడని తెలిపారు. ఈ విషయమై ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ కేసు పెట్టేందుకు వెళ్తే సీఐ కేసు అర్జీ తీసుకోకుండా సామెల్‌కు మద్దతుగా మాట్లాడారని వాపోయారు.



మాట్లాడుతున్న బాధితులు

ఉద్యోగులకు అండగా టీఎన్జీఓస్

- యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

హన్మకొండ : ఉద్యోగులకు అండగా టీఎన్జీఓస్ యూనియన్ ఉంటుందని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని టీఎన్జీఓస్ భవన్‌లో రాజేందర్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేసి మంచి పేరు తెస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు. భీమదేవరపల్లి యూనిట్ నూతన అధ్యక్షుడిగా వి.సుధాకర్ రెడ్డి, కార్యదర్శిగా బి.వెంకటేశం, కోశాధికారిగా ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రామ్ నరేష్, నరేందర్, జాఫర్, అనిత, పూర్ణ చందర్, జాయింట్ సెక్రటరీలుగా దుర్గయ్య, అనిల్, వినీల్ రెడ్డి, గౌస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరేష్ రెడ్డి, రాజు నాయక్, రమేష్, సంపన్న, సంజీవ్, పబ్లిసిటీ సెక్రటరీలుగా అనంత్ రెడ్డి, బైరీ శ్రీను, ప్రభాకర్, సాంబరాజు ఎన్నికయ్యారని పుల్లూరు వేణుగోపాల్ తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, పనికెల రాజేష్, నాయకులు శ్యాంసుందర్, రాము నాయక్, సలీం, ఆకుల రాజమౌళి, సురేష్, రాజేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇందిరా ప్రియదర్శిని, రాజేష్ ఖన్నా, శ్రీనివాస్, ప్రణయ్, పృథ్వి, రమేష్ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రాజేందర్, నాయకులు

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్

హన్మకొండ : కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారంలోని ఎస్‌వీఎస్ విద్యా సంస్థలో రెండు రోజుల పాటు జరిగే స్ప్రింగ్ ఫెయిర్–24 సదస్సు శనివారం ప్రారంభమైంది. కాగా ముఖ్య అతిథిగా వినోద్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శారు. ఈసదస్సుకు 65 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు, ఇంగ్లిష్ పేపర్ చదవాలన్నారు. ఎస్‌వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాక్ ఎ గ్రేడ్‌తో పాటు 10 సంవత్సరాల వరకు యూజీసీ నుంచి స్వయంప్రతిపత్తి సాధించినట్లు వివరించారు. విద్యా సంస్థల కో ఫౌండర్ ఎర్రబెల్లి సువర్ణ, ప్రముఖ ఫల్మానాలజిస్టు డాక్టర్ హాసిని, కార్యదర్శి అనూప్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితరులు

సంగీతంతో మానసిక ప్రశాంతత

- కేయూ మాజీ వీసీ జి.విద్యావతి

హన్మకొండ కల్చరల్ : సంగీతంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ జి.విద్యావతి అన్నారు. మీరా సంగీత మండలి 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్‌మోహన్‌రెడ్డి హాల్‌లో వాగ్గేయకార ఆరాధనోత్సవం, సదస్సు నిర్వహించారు. మండలి అధ్యక్షుడు పింగిళి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యావతి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహరబాబు ఆధ్వర్యంలో లలిత కళలు–ఆరోగ్యకరమైన సమాజం అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కూనూరు సుగుణ స్మారకంగా మీరా సంగీత మండలి –2024 వార్షిక పురస్కారాన్ని ప్రముఖ నృత్యకళాకారిణి భ్రమరాంబికకు అందజేశారు. వ్యవస్థాపక సభ్యుడు వనం లక్ష్మీకాంతారావు, నరహరి వేణుగోపాల్‌రెడ్డి, ఎ.జగన్‌మోహన్‌రావు, చెన్న నాగ నారాయణ, జగన్నాథచార్యులు, మోహన్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, సంగీత అధ్యాపకులు, శిష్య బృందాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యావతి